# డెత్ ఇన్ ది జంగిల్

డెడ్లీస్పై 2



MVS PUBLICATIONS

## మధుబాబు

# డెత్ ఇన్ ది జంగిల్

(డెడ్లీ స్పై రెండవ భాగం)

రచన

మధుబాబు

ఇందులోని పాత్రలు సన్నివేశాలు, సంఘటనలు కేవలం కల్పితాలు.

ఎవ్వరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.

© Author
© Madhu Baabu
This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

**జోరీ** పక్షికొండ శిఖరం, మీద వాలగానే దాన్ని ఎదిరించటానికి సిద్ధంగా వున్నాడు షాడో. దిక్కులు దద్దరిల్లేలా అటవికుల అర్తనాదాలు దాన్ని బెదర కట్టాయి. శిఖరం మీద వాలినట్టే వాలి, రివ్వున గాలిలోకి ఎగిరిందది. తన గోళ్ళ మధ్య వున్న మానవుణ్ని చూసి అటవికులు మరింత బిగ్గిరిగా అరవటంతో దానికి మతి పోయింది. ఎటు పోవాలో అర్థంకాక వారి తలలమీదే రౌండ్లుకొట్టటం ప్రారంభించింది.

క్షణక్షణానికి శృతిమించుతున్న అటవికుల అరుపులు విని ఖంగారుపడ్డాడు షాడో. జోరీపక్షి తనను వారి మధ్య పడేయటం అంటూ జరిగితే - పుట్టగతులు వుండవని అనుకుంటూ, డాగర్‌ని ఎత్తిదాని కాలి మీద బలంగా పొడిచాడు.

బాధగా అరచి ముక్కుతో షాడో తలమీద కొట్టటానికి ప్రయత్నించింది జోరీపక్షి. మరోపోటు పొడిచాడు షాడో, ఆ దెబ్బతో జోరీ పక్షికి తెలివి వచ్చింది. దూరమౌతున్న అటవికులను చూసి తెలికగా నిట్టూర్చాడు షాడో. జోరీ శిఖరం మీద వాలగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా, ఆ ప్రదేశాన్ని వదిలిపెట్టి దూరంగా వెళ్ళిపోవాలని దృఢ నిశ్చయం చేసుకున్నాడు.

* * *

"జీబూ! జీబూ!!" అని అరుస్తున్న ఆటవికులు ఆ జీబూ దూరంగా వెళ్ళిపోవటాన్ని గమనించి నిర్ఘాంత పోయారు.

"జీబూ చర్యలను తప్పుగా అర్థంచేసుకోకండి. అతను వెళ్ళిన మార్గాన్ని అనుసరించండి ఆ దయామయుడి రక్షణ మనకు లభించి తీరుతుంది" అంటూ పెద్ద పెద్ద అడుగులతో జోరీపక్షిని అనుసరించటం ప్రారంభించాడు వృద్ధుడైన మంత్రగాడు.

మరో ఆలోచన లేకుండా అతన్ని వెంబడించారు గూడెపు వాసులు అందరూ. నిలువెత్తున వున్న బండల మధ్య దారి చూసుకుంటూ, అంతు కనిపించని అగాధాలలోకి జారి పోకుండా జాగ్రత్తగా ఒక పర్వత శిఖరం ముందు ఆగారు.

అక్కడితో వారు అనుసరించిన కాలిబాట అంతం అయిపోయింది. నిట్టనిలువుగా వున్నాయి పర్వత శిఖరాలు. వాటిని అధిరోహించటం అసాధ్యం. వెనుతిరగటం కంటే వేరే మార్గంలేదు.

"జీబూ యిటుగా రావటంలో ఏదో కారణం వుంది. వెతకండి... ఈ ప్రాంతాన్నంతా బాగా గాలించండి...." అన్నాడు మంత్రగాడు.

అలుపు ఆయాసాన్నిలెక్క చెయ్యకుండా ఆ ప్రదేశాన్ని గాలించటం ప్రారంభించారు వారందరూ, ఉన్నట్లుండి పెద్దగా అరిచి అందర్నీ పిలిచాడు ఒక కుర్రవాడు.

బండల చాటున క్రూరమృగాలు ఏవైనా పొంచివున్నాయేమో అని భయపడుతూ, బరిశెల్ని పట్టుకొని అటుపరుగు తీశారు అటవిక వృద్ధులందరూ.

క్రూర మృగాలేవీ లేవక్కడ. ఇద్దరు మనుష్యులు పట్టే యిరుకుసందు వున్నది. దాని ముందు ఎత్తైన బండలు, పచ్చటి అడవితీగెలు అడ్డువుండటంవల్ల, అది అక్కడ వున్నట్లు అటవికులకు తెలియదు.

"తలచుకుంటే జీబూకు సాధ్యం కానిదేముంది? పర్వతాలను పగలగొట్టి సందులు ఏర్పరచటమే కాదు అసలు యీ పర్వతాల్నే మాయంచేయగల మంత్ర సిద్ధుడతను" అంటూ అందరికంటే ముందుగా ఆ సందులోకి అడుగు పెట్టాడు మంత్రగాడు.

జీబూనామాన్ని స్మరిస్తూ అతన్ని అనుసరించారు మిగిలిన వారందరూ.

పాము మెలికలు తిరుగుతూ, కొంతదూరం పోయి, హఠాత్తుగా అంతం అయిపోయిందా సందు. పెండిగిన్నె లాంటి చిన్న కొండలోయ అటవికుల ముందు ప్రత్యక్షం అయ్యింది.

మృదుమధుర శబ్దాలు చేస్తున్న పిల్లవాగులతో, పచ్చటి చెట్లతో, విరబూసిన పూ పొదలతో భూతల స్వర్గంలా కనిపిస్తోందది. పచ్చిక మేస్తున్న పెద్దలేళ్ళ గుంపు, సందులో నుంచి వస్తున్న అటవికులను చూసి భయపడి దూరంగా పారిపోయింది.

లోయ మధ్యవున్న చిన్న చెట్ల గుబురును సమీపించగానే ఉన్నట్లుండి అందర్నీ ఆగమని సైగచేశాడు. మంత్రగాడు. మాట్లాడవద్దని నోటిమీద వేలుంచుకొని హెచ్చరించాడు.

నిశ్శబ్దంగా అతని ప్రక్కకువచ్చి నిలబడ్డారందరూ. అతను చూపించిన దృశ్యం చూసి, తన కళ్ళను తామే నమ్మలేక బొమ్మల్లా స్తంభించిపోయారు.

* * *

శిఖరం మీద వాలుతుంది అనుకున్న జోరీపక్షి అలా చేయకుండా ఒక చిన్న లోయలోకి దిగుతూ వుండటం గమనించి డాగర్‌ని బిగించి పట్టుకున్నాడు షాడో.

లోయమధ్యవున్న చిన్నచెట్ల గుబురు మీద రెండురౌండ్లు కొట్టి, ఒక్కసారిగా షాడోని వదిలి పెట్టిందది. తలక్రిందులుగా పల్టీలుకొడుతూపోయి చెట్ల మధ్యనపడ్డాడు. షాడో రెండుమూరల పొడుగున్న జోరీపక్షి ఈకలతో నిండివుంది నేల. కుషన్ బెడ్‌లా అడ్డుపడి షాడోకు దెబ్బ తగలకుండా కాపాడాయి అవి షాడో. యీకల మధ్యన పడిన మరుక్షణం చెట్లక్రింద కాలక్షేపం చేస్తున్న నాలుగు బేబీ జోరీలు సంతోషంగా అరుస్తూ అతనిమీదికి వచ్చాయి.

అవి గుడ్లలో నుంచి బయటికివచ్చి - రెండు వారాలకంటె ఎక్కువ అయివుండదు. వాటి ముక్కుల్లో వున్న ఎరుపుదనం యింకా ముదరలేదు. తాటిమట్టల్లావున్నవాటి నాలుకల్ని చూడగానే షాడో వంటిమీద వెంట్రుకలన్నీ ఒక్క సారిగా నిక్కబొడుచుకున్నాయి.

కీచుగా అరిచి, ఒక బేబీ తలమీద చిన్న మొట్టికాయ వేశాడు. చేతికి అందిన మరో బేబీని ముక్కుపట్టుకుని గాలిలోకి ఎత్తి అవతల విసిరేశాడు.

రెక్కలు తపతపకొడుతూ అవతలికి పారిపోయాయవి. యింకా వాటికి ఎగిరే వయస్సురాలేదు.

విమానంలా నేలకు దిగిన జోరీపక్షి - తన పిల్లల దీనారావాలనువిని కోపంతో గంతులు వేస్తూ వచ్చింది షాడో మీదికి.

కాలుకు కాలు ఆనించి దాని ముక్కును ఎడమచేత్తో పట్టుకున్నాడు షాడో దాని రెక్కలవిసురును లెక్కపెట్టకుండా డాగర్‌తో మెడమీద పొడిచాడు. ఎర్రటి రక్తం పిచికారీ మాదిరివచ్చి షాడో ముఖం నిండా పడింది.

గీరగా అరిచి వెనక్కుదూకింది జోరీపక్షి. దానితో పాటు కదిలి, మరో దెబ్బ కొట్టాడు షాడో.

ఒక్కసారిగా గాలిలోకి ఎగిరిందది. అదే అదనుకోసం ఎదురు చూస్తున్న షాడో, దాని కాళ్ళను పట్టుకొని గాలిలోకి లేచాడు. అది ముక్కుతో తనను పొడిచేలోపుగా, డాగర్‌ని దాని రొమ్ముమీద దించాడు.

రెక్కలు విదిలిస్తూ నేల కూలిపోయిందది. వాటర్‌టాప్‌లో నుంచి వెలువడినట్లు వెచ్చటిరక్తం వేగంగా బయటికి విరచిమ్మతుందది దాని గాయాలలోనుంచి. క్షణాల మీద క్షీణించిపోయింది - దానిశక్తి.

ప్రాణాల్ని తీసే దెబ్బకొట్టాలని దాని తలవైపు పోయాడు. అంతవరకూ చెట్లచాటున దాక్కుని తమ తల్లికి పడుతున్న గతిని వీక్షిస్తున్న బేబీ జోరీలుకీచుగా అరిచి పరిగెత్తుకొచ్చాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1075**